మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 3 జూన్ 2024 | పేజీలు 8

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీగా

# నవీన్ రెడ్డి విజయం

### - బిఆర్‌యస్ శ్రేణుల సంబరం






**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక లో బి.అర్.ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి విజయం సాధించారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఉప ఎన్నిక కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమైంది. పోలైన ఓట్లను,బ్యాలెట్ పేపర్ లెక్కిపు చేశారు. వ్యాలిఢ్,ఇన్ వ్యాలిఢ్ ఓట్లను లెక్కించి వ్యాలిడ్ ఓట్ల నుండి కోటా నిర్ణయించారు. మొత్తం 1437 ఓట్లు పోల్ కాగా 1416 వ్యాలిఢ్ ఓట్లు 21 ఇన్ వ్యాలిఢ్ ఓట్లు పోల్ అయ్యాయి. 709 ఓట్లు కోటా గా నిర్ణయించి వ్యాలిఢ్ ఓట్లు అభ్యర్థుల వారీగా మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కించగా బి.అర్.ఎస్.అభ్యర్థి నవీన్ కుమార్‌కు 762 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి కి 653 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి సుదర్శన్ గౌడ్ కు ఒక ఓటు పోల్ అయ్యాయి. కోటా ఓట్లు వచ్చి గెలుపొందిన నవీన్ కుమార్ రెడ్డి కి రిటర్నింగ్ అధికారి జి.రవి నాయక్ ఎన్నిక పత్రం అంద చేశారు. కౌంటింగ్ కు పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

# ప్రైవేట్ ఆస్పత్రి నిర్వాకం

# గర్భిణి, శిశువు మృతి

### - ఆసుపత్రి ముందు బంధువుల ధర్నా



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోదారుణం చోటు చేసుకుంది. పురిటినొప్పులతో వచ్చిన ఏడు నెలల ఓ గర్భిణీ మహిళకు నర్సులు సూది మందు ఇచ్చారు.ఆ మందు వికటించి గర్భిణీ మహిళ మృతి చెందిన ఘటన ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లాకేంద్రం లోని ప్రియాంక ఆసుపత్రి లో చోటు చేసుకుంది. భాదిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... తాడూర్ మండల కేంద్రానికి చెందిన పద్మ (36) రెండో సారి గర్భం దాల్చి 7 నెలలు కావడంతో నొప్పులు వస్తున్నాయి అని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రియాంక హాస్పిటల్ లో ఆదివారం ఉదయం ఏడు గంటలకు వెళ్ళిందిఆసుపత్రిలో డాక్టర్ లేకపోవడంతో అందులో పని చేసే నర్సులు స్కానింగ్ చేసి సూదులు ఇచ్చారు. కొద్దిసేపటికి పరిస్థితి విషమించడంతో జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లాలంటూ బాధితులకు నర్సులు చెప్పారు. అంతలోనే గర్భిణీ మహిళా మృతి చెందింది. దీంతో ఆసుపత్రి వర్గాల నిర్లక్ష్యంతోనే మహిళ మృతి చెందిందని బంధువులు ఆస్పత్రి ముందు బైఠాయించిరాస్తాకో చేపట్టారు. మృతికి కారణమైన ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ సిఐ కనకయ్య గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడి కేసు నమోదు చేసి విచారణ చేస్తామని రాస్తారోకో ను విరమింపజేశారు.

# పిడుగుపాటుకు

# 7 మేకలు మృతి



**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేముల గ్రామంలో ఆదివారం సాయంత్రం కురిసినకాల వర్షంలో పిడుగు పడి ఏడు మేకలు మృతి చెందాయి వల్లభరావు పల్లి గ్రామానికి చెందిన ఏదుల బాలస్వామి తన సొంత గ్రామం నుండి మేత కోసం వేముల గ్రామ శివారులో మేతమేస్తుండగా ఆదివారం సాయంత్రం కురిసిన వర్షాలకు చెట్టు దగ్గరకు మేకలు చేరుకున్న తర్వాత అక్కడే పిడుగు పడి మృతి చెందాయి మేకల కాపరులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు మృతి చెందిన మేకలకు సుమారు 70 వేల విలువ ఉంటుందని ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు.

### సివిల్స్ ఫలితాల్లో మూడో ర్యాంక్ సాధించిన

## అనన్య రెడ్డికి ఘన సన్మానం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** అడ్డాకుల్ మండలం పోనకల్ గ్రామానికి చెందిన దోనూర్ సురేష్ రెడ్డి కూతురు దోనూర్ అనన్య రెడ్డికి ఆల్ ఇండియా యుపిఎస్సి సివిల్స్ ఫలితాలు మూడో ర్యాంక్ సాధించిన సందర్భంగా వారి నివాసంలో కలిసి , శాల్వతో ఘనంగా సన్మానించి, అభినందించిన దేవరకద్ర వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఎల్ మురళి కృష్ణ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రక్తదానం మహాదానం ఆరోగ్యవంతమైన యువతి యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడాలని ఆయన అన్నారు. యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 20వేలకు మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశామని, వేసవికాలం సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్లో రక్త నిల్వలు తక్కువగా ఉండడంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని, ఇందులో భాగంగా మొత్తం 30యూనిట్స్ బ్లడ్ ను సేకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, ఎస్ ఎల్ మురళీకృష్ణ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవితేజ, రాచమాల నాగ నరసింహ, దేవేందర్, యువకులు గవర్నమెంట్ హాస్పిటల్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## అమరుల త్యాగఫలమే తెలంగాణ



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** అమరుల త్యాగఫలమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మువ్వన్నెల జెండాను ఎగరవేశారు.తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని గ్రామ సచివాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సి .కృష్ణయ్య, మండల మహిళా సమాఖ్య కార్యాలయం ముందు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పద్మమ్మ, వ్యవసాయ కార్యాలయంలో ఏవో రాజేష్ ఖన్నా ,పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఆర్ శేఖర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య అధికారి రాహుల్,జడ్పి ఉన్నత పాఠశాలల్లో ఎస్సీ. బీసీ, హాస్టల్లో మండల విద్యుత్ కార్యాలయంలో.కేజీబీవీ లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో అంగన్వాడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగరవేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై సకలజనుల పోరాటాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆయా రాజకీయ రాజకీయ పక్షాల నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో నివారణడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ సంధ్య ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్ కృష్ణకుమారి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు అమరవీరుల స్థూపం దగ్గర పూలమాలవేసి అనంతరం గాంధీ విగ్రహం దగ్గర ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శివారెడ్డి జండా ఆవిష్కరణ చేశారు బస్టాండ్ దగ్గర ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం సమీపంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మంద భార్గవి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు ఎంపీటీసీ కేతమ్మ టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు నాగ శేషుయాదవ్ యూత్ అధ్యక్షుడు ఎండి బాల పీరు ఉపాధ్యక్షుడు సుధాకర్ రావు ఆర్టిఏ చైర్మన్ రమేష్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్ నాయకులు చంద్రశేఖర్ కేతపల్లి వెంకటయ్య నరేందర్ వెంకటమ్మ పార్థసారథి శంకర్ కోదండం నాగరాజు కొంకల కృష్ణయ్య మెకానిక్ శంకర్ శ్రీశైలం పుల్లయ్య యాదవ్ భాస్కర్ పర్వతాలు అబ్దుల్లా తదితరులున్నారు.

### ఘనంగా తెలంగాణ 10 వ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండలంలో ఆదివారం నాడు తెలంగాణ 10 వ, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో,పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ లక్ష్మీదేవి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సేనాపతి ,విద్యుత్ ఉపకేంద్రం వద్ద విద్యుత్ ఏ ఈ శ్రీశైలం జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపిడిఓ కార్యాలయం వద్ద మండల నికి సంబంధించిన వివిధ పార్టీల చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా గడ్డల విజయ్ కుమార్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వాడియాల గ్రామానికి చెందిన తండ్రికంటి శ్రీశైలం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డల విజయ్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరమర్శించి అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్ బిర్లా ఎల్లయ్య మాదారం మల్లయ్య బీరయ్య వడ్ల జనార్ధన్ బసవరాజు నజీర్ జంగయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గండీడ్ మేజర్ న్యూస్: గండీడ్ మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాధవి,తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో నాగలక్ష్మి,వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, ఎంపీడీవో దేవన్న,ఎంఈఓ వెంకటయ్య, ఎంపీఓ శంకర్ నాయక్,స్థానిక ఎంపిటిసి బాలయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,సుదర్శన్ రావు, పిఏసిఎస్ డైరెక్టర్ అశోక్ గౌడ్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు చేరిన కేంద్ర ఎన్నికల సంఘం కేటాయించిన కౌంటింగ్ అబ్జర్వర్లు

### - కలెక్టర్ ఉదయ్ కుమార్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఈనెల 4 న నిర్వహించే నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కౌంటింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ కౌంటింగ్ అబ్జర్వర్లుగా నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానానికి కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. ఆదివారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కువచ్చిన కౌంటింగ్ అబ్జర్వర్లను కలెక్టర్ ఉదయ్ కుమార్ పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. కౌంటింగ్ అబ్జర్వర్లు కలెక్టర్ తో సమావేశమై కౌంటింగ్ వివరాలు, ఎన్నికల సిబ్బంది కేటాయింపులు తదితర అంశాలపై చర్చించాలి. హర్యానా రాష్ట్ర 2002 సంవత్సరం సివిల్ సర్వీస్ అధికారి సత్పాల్ శర్మ కు వనపర్తి, గద్వాల, అల్లంపూర్ నియోజకవర్గాల కౌంటింగ్ అబ్జర్వర్ గా కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నారు. మరో కౌంటింగ్ అబ్జర్వర్ గా మహారాష్ట్ర కు చెందిన 2009 సంవత్సరం బ్యాచ్ ఐఏఎస్ అధికారి రుచేస్ జైవన్షీ నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నరని కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గాల వారీగా కేటాయించిన కౌంటింగ్ సిబ్బంది వివరాలను అబ్జర్వర్లు ఆన్లైన్లో పరిశీలించారు. కౌంటింగ్ సిబ్బంది రెండోవ విడత రాండమైజేషన్ సోమవారం కౌంటింగ్ అబ్జర్వర్ల సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జాకీర్ అలీ, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో అప్పుడే విముఖత



### - సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి
### - ఎమ్మెల్సీగా నవీన్ రెడ్డి గెలుపుతో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు

**లింగాల, మేజర్ న్యూస్:** హామీలను విస్మరించి, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో అప్పుడే విముఖత ఏర్పడిందని, మహబూబ్నగర్ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల్లో పునరావృతం అవుతాయని సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి అన్నారు. మహబూబ్నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం లింగాలలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గెలుపు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠమని అన్నారు. ఈ ఫలితాలు బిఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని ఇస్తున్నదని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ వైపే చూస్తున్నారనే దానికి ఇది సంకేతమని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో టిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, ఈ గెలుపు స్ఫూర్తితో రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటే విధంగా పార్టీని మరింత బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్సీగా నవీన్ రెడ్డి గెలుపునకు దోహదపడిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ అధ్యక్షులు హనుమత్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షులు వెంకటగిరి, డైరెక్టర్లు శంకర్, నరసింహ, బాలమ్మ, బిఆర్ఎస్ నాయకులు అశోక్ రెడ్డి, ధారారం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలు సాధించేందుకు అందరం కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సర్వం త్యాగం చేసిన అమర వీరుల ఆకాంక్షలు, ఆశయాల సాధన దిశగా అందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఐ.డీ.ఓ.సీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏ ఆశయంతో అయితే ఏర్పడిందో ఆ దిశగా మనందరం కృషి చేసి ప్రతి ఒక్కరికీ సామాజిక న్యాయం, ఆర్థిక ఫలాలు అందించే విధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం పేదరికంలో వుండి అభివృద్ధికి నోచుకోలేదని, అన్ని రకాల వనరులు ఉన్నా ఆశించిన స్థాయిలో అభివృద్ధి కాకపోవడంతో నీళ్ళు, నిధులు, ఉద్యోగాల కొరకు దశాబ్దాల కాలం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని పేర్కొన్నారు. సాధించుకున్న రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగు నీరు, తాగు నీరు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇదేక్రమంలో ఉద్యోగ ఖాళీలు అన్నీ భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం, ప్రైవేటు రంగంలో సైతం అధిక ఉద్యోగాలు పొందేందుకు ప్రభుత్వం ఉత్తమ పారిశ్రామిక విధానం అవలంభిస్తుందని కలెక్టర్ తెలిపారు. **ప్రజా సమస్యలు తీర్చేందుకు ప్రజావాణి :** జిల్లాలోని ప్రజల వివిధ సమస్యలు తీర్చేందుకు కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ఇట్టి కార్యక్రమంలో ప్రజలనుండి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికై ఎప్పటికప్పుడు సంబందిత శాఖాధిపతులకు సూచనలను ఇచ్చి పరిష్కరించడం జరుగుతున్నదని వెల్లడించారు. **బడి బయట పిల్లలు ఉండొద్దని బడిబాట కార్యక్రమం :** ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీ లు ఏర్పాటు చేసిందని తెలిపారు. జూన్ 12 న పాఠశాలల ప్రారంభానికి ముందే జిల్లా అంతటా బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, బడిలో చదివే పిల్లల తల్లుల భాగస్వామ్యాన్ని పెంచటం ద్వారా విద్యార్థుల నమోదు శాతం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. పాఠశాలల్లో అవసరమైన పనులన్నీ గ్రామాల్లో స్వయం సహాయక సంఘాలతో చేయించిందన్నారు. పిల్లల యూనిఫాంలను కుట్టించే పనులను వారికే అప్పగించడం జరిగిందని, జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక చేయూతను అందించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. పేదరిక నిర్మూలన, ఆర్థిక సమానత్వం సాధించడానికి విద్యకు మొదటి ప్రాధాన్యం ఉందని. ప్రతి ఒక్కరూ చదువుకునే విధంగా కృషి చేయాలని కోరుచున్నానన్నారు. అమ్మాయిల చదువు ఇంటికి వెలుగు అవుతుంది, కాబట్టి అమ్మాయిలను కేవలం పదవతరగతి లేదా ఇంటర్మీడియట్ వరకు మాత్రమే కాకుండా ఉన్నత విద్యలు చదివించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించటమే కాకుండా నైపుణ్య వంతులైన ఉపాధ్యాయుల ద్వారా బోధన జరుగుతుందన్నారు. అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ఎన్నికల కోడ్ రావడం వల్ల అన్నీ పథకాలు అమలు చేయలేక పోయామని, భవిష్యత్తులో ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్నీ సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన వారికి అందించే విధంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలియజేస్తున్నానన్నారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న బాలబాలికలకు నా ఆశీస్సులు అందజేస్తూ మీ అందరికీ మరొక్కసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని తెలియజేస్తూ కలెక్టర్ ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రక్షిత కే మూర్తి, అదనపు కలెక్టర్ సంచి త్ గంగ్వార్, జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, వనపర్తి మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, ఎంపీపీ కిచ్చారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఏఓ భాను ప్రకాష్, ఆర్డివో పద్మావతి, జడ్పీ సీఈఓ యాదయ్య, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన తుమ్మల పల్లి రవి



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండల పరిధిలోని పులికల్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ను తుమ్మలపల్లి రవి నాయుడు యంగ్ డైనమిక్ కాంగ్రెస్ పార్టీ కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు విద్యతో ఆటో క్రీడల్లో రాణించాలని యువకులు క్రీడల్లో పాల్గొంటేనే ఆరోగ్యంగా బాడీ ఫిట్నెసు ఉంటుందని అన్నారు. అలాగే యూత్ భవిష్యత్తులో యావత్ భారతదేశానికి పునాదులు వేసి అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.విద్య క్రీడల పైన యూత్ కి ఎప్పుడు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఇలాగే చాలా గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు చేసి యూత్ కి అండగా ఉంటానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రవన్న సైన్యం రవన్న యూత్ పులికల్లు గ్రామ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..



**వెల్దండ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో2005-06 సంవత్సరం లో ఎస్ ఎస్ సి పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చదువుకున్న పాఠశాలలో అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ గడిపారు. అనంతరం మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్ లో నిర్వహించిన సమావేశంలో పాఠశాలలో చదువు చెప్పిన ఉపాధ్యాయులు. వెంకట్ రెడ్డి, చెన్నయ్య, శ్రీనివాసచారి, భాస్కర్, పద్మలను శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు. బాదేపల్లి రమేష్. శ్రీను గౌడ్. నరేష్ గౌడ్. మజీద్. తన్నీరు ఆంజనేయులు. నరేష్. బాలకృష్ణ గౌడ్. శేఖర్. డిష్ రాజు. అలివేలు. కృష్ణవేణి. జ్యోతి. మట్ట స్వాతి. యాదమ్మ. మంజుల. తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాలు



**కోయిల్ కొండా మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్ రెడ్డి పై భీ ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా భీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య ఆధ్వర్యంలో మండల భీ ఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకొని స్వీట్స్ అందజేశారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలోనే సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని సూచించారు. ఈ కార్యక్రమంలో, ఎంపీపీ శశికళ భీ0 రెడ్డి, జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నారాయణ గౌడ్, శ్యాము, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి డబ్బును ఢీ కొట్టి దూసుకు వెళ్లిన డీసీఎం, తప్పిన ప్రమాదం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని శనివారం అర్ధరాత్రి. హైదరాబాద్ నుండి మరికెల్ రుటు వైపు వెళ్తున్న డీసీఎం దేవరకద్ర సమీపంలో రైల్వే స్టేషన్ రోడ్డు దేవరకద్ర ఎంట్రీ మూలమలుపు దగ్గర. టర్నింగ్ ఉండడంతో అదుపుతప్పి ఎదురుగా ఉన్న టీ కొట్టు డబ్బను డికొట్టి గోతిలోకి దూసుకెళ్లిన డీసీఎం. నడిపిస్తున్నటువంటి డి సి యం డ్రైవర్ కు క్లీనర్ కి ఎలాంటి ప్రమాదం జరగలేదని వారు తెలిపారు.మొత్తానికి పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలియజేశారు.

## దేవరకద్ర లోఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని వివిధ ప్రభుత్వం కార్యాలయాలలో . అదేవిధంగా స్థానిక తాహసిల్దార్ కార్యాలయం మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో బి.శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో శ్రీనివాస్ రావు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కార్యాలయంలో శరత్ చంద్ర, ఇలా తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు గుర్తుకు రాలేదా



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో చిన్నబోయిన అమరవీరుల స్థూపం.అమరుల త్యాగాలను గుర్తిస్తూ,వడ్డేపల్లి మున్సిపల్ లోని శాంతినగర్ లో నిర్మాణం అయిన అమరవీరుల స్థూపం సాక్షాత్తూ నిండు దశాబ్ది ఉత్సవాలలో అలంకరణకు నోచుకోలేదంటే అధికారులకు అమరవీరుల పట్ల ఏపాటి గౌరవం వుందో ఇట్టే తెలుసుకోవచ్చని ఎమ్మార్పీఎస్ జాతీయ సభ్యులు కొంకల భీమన్న మండిపడ్డారు.ఈ విషయం గురించి స్థానిక మున్సిపల్ కమీషనర్ ను కానీ,మండల తహసీల్దార్ దృష్టికి తీసుకెళితే ఒకరిపై ఒకరు సాకులు చెప్పడం ఎంతవరకు సమంజసం అని తీవ్రంగా మండిపడ్డారు.ఖంగుతిన్న సామాన్య ప్రజలు,ఇంతకీ వీళ్ళు ఆంధ్ర అధికారులా - తెలంగాణ అధికారులా అంటూ రోడ్డున పోయే పాదచారుల సైతం విస్మయానికి గురి అవుతున్నారు.జిల్లా కలెక్టర్ వెంటనే అమరవీరుల స్థూపం పట్ల అలంకరణ దృష్టిపెట్టని స్థానిక మున్సిపల్ కమీషనర్ ను,తహసీల్దార్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,భారీ నిరసన,ధర్నా కార్యక్రమాలు చేపడుతామని ఎమ్మార్పీఎస్ ఉద్యమ జాతీయ సభ్యులు కొంకల భీమన్న అన్నారు.

## చారకొండ మండలంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కేసీ ప్రమీల, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుండె నిర్మల విజేందర్ గౌడ్, పీఏసీఎస్ కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్, పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో ఇసాక్ హుసేన్, పోలీస్టేషన్లో ఎస్ఐ రాజశేఖర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని డాక్టర్ మంజుభార్గవి, వెటర్నరి ఆసుపత్రిలో వీఎల్వే షెక్ మదర్, మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య చైర్మన్ పద్మమ్మ, ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తాహాసిల్దార్ కేసి ప్రమీల మాట్లాడుతూ తెలంగాణ అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో 1200 మంది విద్యార్థి యువకులు ఆత్మ బలిదానాలు చేసుకోవడం వలనే తెలంగాణ రాష్ట్రం వచ్చింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆత్మ బలిదానాలు చేసుకున్న విద్యార్థి అమరవీరులకు జోహార్లు తెలుపుతూ తెలంగాణ అమరవీరులను స్మరించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్ విద్యాధరిరెడ్డి, ఎంపీవో వెంకటేష్, ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్, పీఏసీఎస్ డైరక్టర్లు జగన్మోహన్, కొండలయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శులు. పీఏసీఎస్ సీఈవో వెంకటయ్య, అంగన్వాడి టీచర్లు, ఆశావర్కర్లు, వివిధ పార్టీల నాయకులు గుండె వెంకట్ గౌడ్, జమ్మికింది బాల్రాంగౌడ్, గజ్జె యాదయ్య గౌడ్, డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు, డాక్టర్ చిలివేరు సత్యం, శంకర్ గౌడ్, సవారి జంగయ్య గౌడ్, నారయ్యగౌడ్, నరేందర్ రెడ్డి, శివగౌడ్, కొండలిగౌడ్, పల్చ వెంకటయ్యగౌడ్, శ్రీనివాసులు, లక్ష్మయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



- **31 సంవత్సరాల తరువాత మొదటిసారి కలిసిన బాల్య మిత్రులు**
- **యోగాక్షేమాలు తెలుసుకుని ఆత్మీయతను పంచుకుని ఆనందంగా గడిపిన స్నేహితులు**
- **ఇక నుంచి బాల్య మిత్రుల కష్టసుఖాల్లో అండగా ఉంటామని ప్రతిజ్ఞ**

**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** 1992-93 సంవత్సరంలో పెద్దమందడి జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదవిన పూర్వ విద్యార్థులు 31 సంవత్సరాల తరువాత మొదటిసారిగా వారు విద్యనభ్యసించిన పాఠశాల వేదికగా కలుసుకున్నారు. 10వ తరగతి పూర్తయిన అనంతరం పూర్వ విద్యార్థులు వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. వారందరూ కూడా ఒక వేదికపైకి ఆదివారం చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. బాల్యమిత్రులందరూ ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు. ఇక నుండి బాల్య మిత్రుల కష్టసుఖాల్లో భాగస్వాములై స్నేహితులకు అండగా నిలవాలని తీర్మానించుకున్నారు. అంతకుముందు తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు శివరాజ లింగం, ఎన్.కృష్ణయ్య, సత్యనారాయణ శెట్టి లను ఘనంగా శాలువా, పూలమాలలతో సన్మానించి వారి ఆశీస్సులను తీసుకున్నారు. 1992-23 సంవత్సరంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు చిన్నమందడి రాంరెడ్డి సార్ కృషితో పెద్దమందడి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని మంజూరు చేయించారని వారు గుర్తు చేసుకున్నారు. 10వ తరగతి పూర్తయిన అనంతరం మృతి చెందిన ఉపాధ్యాయులు బాల్య మిత్రులు ఆత్మ శాంతికి 2నిమిషాల పాటు మౌనం పాటించారు. కార్యక్రమాన్ని ముందుండి విజయవంతం చేసిన పూర్వపు విద్యార్థులు జిఎస్ గోపాల్ యాదవ్, కావలి విష్ణు, రాధాకృష్ణ, బొందల కృష్ణయ్య యాదవ్ లను బాల్య మిత్రులు ఘనంగా శాలువా, పూలమాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు సూర ప్రభాకర్,జి.రాములు, దత్తుల్‌రెడ్డి, అశోక్ గౌడ్, సలీమ్, టి.కురుమయ్య, విజయ్, రామకృష్ణ, జంగం రమేష్, మహేష్, సుజాత, కవిత, కృష్ణవేణి, భాగ్యలక్ష్మి, జహేదర్ బేగం, నాగలక్ష్మి, ప్రవీణ ఉన్నారు.

## సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం




**నారాయణపేట, మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో ఆదివారం రోజు ప్రారంభమయ్యాయి. క్లాసులలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ సిపిఎం రాష్ట్ర నాయకులు వెంకటరాములు కార్యకర్తలకు మాజిక సమస్యలపై బోధించారు. ఉన్నతమైన సమాజం అభివృద్ధికి కులం, మతం, ప్రాంతం ,లింగం ,తెగ భాష,జాతి తదితర అంశాలు ఆటంకంగా ఉన్నాయని అన్నారు. అధికారం కోసం పాలకవర్గాలు అస్తిత్వ ఉద్యమాలను ఉపయోగించుకుంటున్నయని అన్నాయని జిల్లా కార్యదర్శి వెంకటరామిరెడ్డి మాట్లాడారు అంతకుముందు నారాయణపేట మండల కార్యదర్శి గుండెగారి దస్తప్ప సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఒక నిమిషం మౌనం పాటించి అమరులకు నివాళులు అర్పించారు. ఈ సమావేశాలలో కార్యకర్తలకు నాయకులకు ఆర్థిక,రాజకీయ, సామాజిక తదితర అంశాలపై కార్యకర్తలు నాయకులకు అవగాహన కల్పించనున్నారు. తరగతులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గౌడ్ అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బలరాం పుంజనూర్ ఆంజనేయులు బాలప్ప కాశప్ప శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో వీధి కుక్కల దాడికి నెమలి మృతి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో వీధి కుక్కలు రోజురోజుకు రెచ్చిపోతున్నాయి. కొన్ని రోజుల క్రితం పంది పిల్లపై కుక్కలు దాడి చేసి చంపితిన్నాయి. ఆదివారం రోజు జిల్లా కేంద్రం శాసనపల్లి రోడ్డులో నెమలిపై కుక్కలు దాడి చేసి చంపినట్టు అటవీశాఖ అధికారులు ఆడ నెమలిగా గుర్తించారు. పారెస్టు అధికారులు నెమలి కళేబరానికి వైద్య పరీక్షలు నిర్వహించి ఖననం చేస్తామని తెలిపారు. నెమలిని గుర్తించేలోగా అప్పటికే మృత్యువాత పడిందని స్థానికులు పేర్కొన్నారు. ప్రతి రోజు వీధి కుక్కలు రెచ్చిపోతూ ఏదోరకంగా దాడులు చేస్తున్నాయని వాటిని చూస్తే భయం వేస్తుందని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరిగా వెళ్లాలన్న పిల్లలను బయటకు పంపాలన్న ఎటు నుంచి ఏ కుక్క వచ్చి దాడి చేస్తుందో చెప్పలేమని అంటున్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని కుక్కల పైన చర్యలు చేపట్టి వాటి నుండి రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

### పెంట్లవెల్లిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మేజర్ న్యూస్, పెంట్లవెల్లి :** స్థానిక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆదివారం తాసిల్దార్ హిమబిందు జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ జండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రసన్నకుమారి, ఎస్ఐ రామన్ గౌడ్ ,పిహెచ్సి డాక్టర్ చంద్రశేఖర్ , వారి కార్యాలయం ముందు జెండాను ఎగరవేశారు. మరియు ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు వారి వారి కార్యాలయాల ముందు తెలంగాణ దినోత్సవం జండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ హిమాబిందు మాట్లాడుతూ, తెలంగాణ అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో 12 వందల మంది విద్యార్థి యువకులు ఆత్మబలిదానం చేసుకోవడం వల్లనే తెలంగాణ రాష్ట్రం వచ్చింది ఆమె అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆత్మ బదిలీ దానాలు చేసుకున్న విద్యార్థి అమరవీరులకు జోహార్లు తెలుపుతూ తెలంగాణ అమరవీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రజా ప్రతినిధులు మండల ప్రజలు ,యువకులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీకి పాలాభిషేకం..



**వెల్దండ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై సోనియాగాంధీ చిత్రపటం ఏర్పాటు చేసి పార్టీ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన సోనియాగాంధీకి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల పరిషత్ అధ్యక్షురాలు విజయ జైపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ , ఎల్లండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్. మాజి వార్డు సభ్యులు ఎర్ర శ్రీను. కదురం. నాయకులు శ్రీనివాస్ యాదవ్. రమేష్ ముదిగొండ.పత్య. పుల్లయ్య, కృపానందం, రాము , గజిని శీను, భారత్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ కి బయలుదేరిన బికెఎస్ సంఘం నాయకులు



**నారాయణపేట,మేజర్ న్యూస్:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పతాకావిష్కరణ జరుగుతున్న సందర్భంగా భారతీయ కిసాన్ సంగ్ నారాయణపేట జిల్లా తరపున జెడ్.పి సీఈవో జ్యోతి ఆహ్వానం మేరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ నేతలు ప్రభుత్వ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ద్వారా బస్సులో హైదరాబాద్ కి తరలి వెళ్లడం జరిగింది. భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి గుమ్ముడాల వెంకోబ జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శాసమూల బాలప్ప జిల్లా సహాయ కార్యదర్శి ప్రభు మీస్కిన్. జిల్లా సహాయ కార్యదర్శి కాలేశ్వర్ మక్తల్ మండల అధ్యక్షుడు కర్ణ శీను మండల ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ గొడుగు పట్టణ అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప ఉట్కూరు మండల కార్యదర్శి మహిపాల్ రెడ్డి దామరగిద్ద విద్యుత్ ప్రముఖ మహిపాల్ గడిమున్కన్ పల్లి తిరుపతి పగిడిమారి గ్రామ అధ్యక్షుడు నాగార్జున మన్నే వల్లంపల్లి మన్నె హనుమంతు ఉట్కూరు మండలం ఉపాధ్యక్షుడు పగిడి మారి నరసింహారెడ్డి నారాయణపేట దత్తాత్రేయ మడివేలు కృష్ణ గౌరీ శంకర్ మన్నె బాబు మోహన్ సాకలి కాన్ కుర్తి ఆశిరెడ్డి రిటైర్డ్ టీచర్ బండి మల్లారెడ్డి వీరపల్ల చందు పేరపళ్ళ బి అశోక్ తదితరుల బయలుదేరి వెళ్ళినారు.

### ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజు నాయక్. ఎస్సై ఆనంద్ ఎంపీపీ సుదర్శన్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఏవో సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపల్ వెంకటయ్య వారి కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మౌనిక స్కానింగ్ సెంటర్లో తనిఖీలు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. శశికళ జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. కె. సిద్దప్ప మరియు, మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. ప్రవంతి గారు వడ్డేపల్లి మండలం శాంతినగర్ గ్రామంలో నీ మౌనిక స్కానింగ్ సెంటర్ ని ఆకస్మికంగా ఆదివారం తనిఖీ చేశారు. ఈ మౌనిక స్కానింగ్ సెంటర్ డైరెక్టర్ ఎం. మురళి శ్రీనివాస్ నిర్వహిస్తున్నారు, ఈ స్కానింగ్ సెంటర్లో డాక్టర్ ఎన్ .ఝాన్సీ రాణి మొబైల్ స్కానింగ్ మిషన్ ఉపయోగించి గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయడం గుర్తించారు .మరియు ఈ మొబైల్ స్కానింగ్ మిషన్ పి సి పి ఎన్ డి టి . ఏ సి టి – 1994 %c% రూల్స్ – 1996 ప్రకారము రిజిస్ట్రేషన్ చేసుకోకుండా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేస్తున్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు సేవలకు సంబంధించి అటువంటి ఎటువంటి రిజిస్టర్ గాని రిపోర్ట్లు గాని నిర్వహించటం లేదు. మరియు గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ సంబంధించినటువంటి ఎటువంటి రిజిస్టర్లు కూడా నిర్వహించడం లేదు. మరియు గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసిన తర్వాత ఫామ్ – %ఖ్% నిర్వహించట్లేదు మరియు వీటిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి ప్రతినెల పంపించట్లేదు. అదేవిధంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్–2010 మరియు రూల్స్ 2011 (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్) ప్రకారము మౌనిక ప్రజా వైద్యశాల కు సంబంధించినటువంటి ఎటువంటి రిజిస్టర్లు కూడా మీరు నిర్వహించట్లేదు.., అంతేకాకుండా ఆర్ఎంపీలు రెఫర్ చేసిన గర్భిణీ స్త్రీలకు ఈ మౌనిక స్కానింగ్ సెంటర్ లో స్కానింగ్ చేయడం అధికారులు గమనించారు. అందువలన పి సి పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం స్కానింగ్ మిషన్ ని రిజిస్ట్రేషన్ చేసుకోకుండా మరియు మొబైల్ స్కానింగ్ మిషన్ ఒక ప్రైవేటు హాస్పిటల్ నుంచి ఇంకో ప్రైవేట్ హాస్పటల్ కు తీసుకువెళ్లి గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయడం నేరం కాబట్టి నుంచి జిల్లా వైద్యాధికారులు ఆదివారం మొబైల్ స్కానింగ్ మిషన్ నీ సీజ్ చేయడం జరిగింది. ఈ తనిఖీకి సంబంధించిన వివరాలు జిల్లా కలెక్టర్ కి అందజేయడం జరుగుతుంది.అదేవిధంగా కలెక్టర్ ఆదేశం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో పాటు ఇన్చార్జి. డిప్యూటీ. డిస్ట్రిక్ ఎక్స్టెన్షన్ మాస్ మీడియా ఆఫీసర్(డిఈఎంఒ) కే. మధుసూదన్ రెడ్డి పాల్గొనడం పాల్గొన్నారు.

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, జెండా ఆవిష్కరించిన..జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జాతీయ జండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... తెలంగాణ ఎన్నో పోరాటాల ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అవుతుంది. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక రకాల వసతులు నీళ్లు, నిధులు, నియమకాలు, పోలీస్ శాఖలో నూతన వాహనాలతో పాటు, కొత్త పోలీస్ భవనలు సమకూర్చుకోవడం జరుగుతుందని ప్రస్తుత ఆధునిక టెక్నాలజీ పెరిగింది అని సాంకేతికంగా భారతదేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ గా ఎదిగిందని ఇవన్నీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సమకూర్చుకోవడం జరిగింది. కావునా తెలంగాణ రాష్ట్రం ఎందరో మహానుభావుల త్యాగల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారి అందరిని స్మరించుకుంటూ సెలబ్రేషన్స్ చేసుకోవడం జరుగుతుంది తెలిపారు. పోలీసులు వృత్తి దైవంగా భావించి పనిచేయాలని సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలి అన్నారు. అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతతో పని చేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవల ను అందిస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకరావాలని ఎస్పీ కోరారు. అనంతరం పోలీస్ అధికారులు సిబ్బందికి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లు నాగేంద్రుడు, రియాజ్ హూల్ హక్, డీఎస్పీలు ఎన్ లింగయ్య, మహేష్, సిఐ లు శివ శంకర్, చంద్ర శేఖర్, ఎస్ బి సిఐ రమ్ లాల్, ఆర్ ఐ నరసింహ, ఏపీపీ సురేష్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు పట్ల సంబరాలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ రెడ్డి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి పై గెలుపొందడం పట్ల ఆదివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఎంపీపీ బరిగెల సుదర్శన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. ఎన్నికలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు అయినా నరే బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ రెడ్డి 108 ఓట్ల మెజార్టీతో విజయదుందుభి మోగించి సంచలనం సృష్టించారు. దీంతో సొంత జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఎదురు దెబ్బ తగిలినట్లు అయిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు యాదవ్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి మండల నాయకులు ప్రతాప్ రెడ్డి శ్రీనివాసులు బాలు జగన్ గౌడ్. ప్రదీప్ రెడ్డి భాస్కరాచారి లింగం రవీంద్ర సురేష్ అయ్యప్ప రెడ్డి. ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థిని భాగ్యకు జిహెచ్ఎం. మురళీకృష్ణ నగదు ప్రోత్సాహకం అందజేత



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** చిన్న చింతకుంట మండలంలోని లాలుకోట గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పదవ తరగతి లో 9.3 గ్రేడ్ తో మండలంలో రెండవ స్థానం, పాఠశాలలో మొదటి స్థానం పొందిన విద్యార్థిని భాగ్య కుబి పాఠశాల గణిత ఉపాధ్యాయులు మండల పి ఆర్ టి యు. ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి రూ. 1116 లు నగదు ప్రోత్సహకం ప్రకటించి, జి హెచ్ ఎం మురళి కృష్ణ చేతుల మీదుగా అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం.ఉపాధ్యాయ బృందం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం,ఉర్దూ మీడియం హెచ్ ఎం పాల్గొన్నారు.

### క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న యువనేత అభిమన్యు రెడ్డి



**- మల్లేపల్లిలో యువసేన, గ్రామ క్రీడాకారుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్**

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** క్రీడలను ప్రోత్సహిస్తూ.. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నారు బీఆర్ఎస్ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి. ఆదివారం రాజాపూర్ మండలంలోని మల్లెపల్లి గ్రామంలో అభిమన్యు యువసేన, గ్రామ క్రీడాకారుల ఆధ్వర్యంలో గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమన్ని అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా మానసిక ఉల్లాసానికి తోడ్పాటు అందిస్తాయని, క్రీడాకారుల నైపుణ్యాలను పెంపొందిస్తాయని ఆయన తెలపారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు, అభిమన్యు యువసేన నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదుగుతూ సమాజంలో రాణించాలి



**- డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి**

రాజాపూర్, మేజర్ న్యూస్ : నేటి యువత తమకు నచ్చిన మార్గంలో స్వశక్తితో ముందుకు సాగేందుకు కృషి చేయాలని ఉమ్మడి మహబూబ్ నగర్ డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన అయోధ్య డ్రై ఫ్రూట్, అండ్ స్పైసెస్, పూజ సామాగ్రి సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత మంచి మార్గాన పయనిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందాలని సూచించారు. అయోధ్య డ్రై ఫ్రూట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు ప్రజా ప్రతినిధులకు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలకు షాప్ యజమాని హరికృష్ణ శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ డిగ్రీ కలశాలలో రాష్ట్ర అవతర దినోత్సవం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర అవతర దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా జాతీయ పతాక ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యక రాష్ట్రంగా ఆవిర్భవించి నేటిలో పదేళ్లు పూర్తి చేసుకొని దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం, తెలంగాణ అమర వీరుల స్థూపం చిత్రపటానికి, తెలంగాణ ఉద్యోమ నిర్మాత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి, దేశనాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆ తెలంగాణ సాధించడంలో తొలిదశ, మలిదశ ఉద్యోమం గురించి సమగ్రమంగా వివరించారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం విద్యాపరంగా అభివృద్ధి గావించాలని కోరారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. డి.శ్రీపతినాయుడు మాట్లాడుతూ దశాబ్ది కాలంగా ఎదురుచుస్తున్న ప్రత్యేక రాష్ట్రం కాంక్షను 2014లో ప్రత్యక రాష్ట్రంగా ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గోన్న అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి దోస్త్ కో-ఆర్డినేటరీ హరిబాబు, టిఎస్కెసి కో-ఆర్టినేటర్ మనోజ్ కుమార్, సత్యన్న, నాగభుషణం, మగ్బుల్ అహ్మద్, రమేష్ తదితర అధ్యాపక బృందము, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నిక పట్ల బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

**వెల్దండ న్యూస్ :** స్థానిక సంస్థల మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ స్థానాన్ని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ రెడ్డి కైవసం చేసుకోవడం పట్ల వెల్దండ మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై బాణాసంచా పేల్చి కార్యకర్తలు స్వీట్లు పంచి సంబరాలు ఘనంగా నిర్వహించారు. రాబోవు రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ తప్పనిసరిగా విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్. మండల నాయకులు మధుసూదన్ రెడ్డి . సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ . మాజి ఎంపిటిసి భీమయ్య గౌడ్. నరసింహా. కొండల్ యాదవ్ . తిరుమల్ రావు. పోల్ అశోక్, హనుమంత్. రవి. నిరంజన్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**వెల్దండ న్యూస్ :** మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే వెల్దండ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్ జాతీయ జెండాను ఎగరవేశారు. వీడియో కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు విజయ జాతీయ జెండా ఎగురవేశాలు. సింగిల్ విండో కార్యాలయంలో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు. భజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాల ఆవిష్కరణ చేసి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## ప్రమాదంలో గాయపడిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**వెల్దండ :** మండల కేంద్రానికి చెందిన బడుక రామకృష్ణ భార్య శ్రీజ. బైకు ప్రమాదంలో గాయపడి యెన్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ఆదివారం ఆసుపత్రికి వెళ్లి శ్రీజ ను పరామర్శించారు. అనంతరం వైద్యులను అడిగి శ్రీజ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించి శ్రీజ త్వరగా కోలుకునేల మందులందువ్వాలని ఆసుపత్రి డాక్టర్లకు సూచించారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. మాజి సర్పంచ్ భూపతి రెడ్డి. కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్. నాయకులు వావిళ్ళ సంజీవ్ కుమార్ యాదవ్ .అలీ.నారాయణ.మట్ట వెంకటయ్య గౌడ్ .ఎర్ర శీను రామకోటి తదితరులు ఉన్నారు.



## తెలంగాణ అవతరణ దినోత్సవం ఉమ్మడి మండలంలో ఘనంగా తెలిపారు

**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** ఈరోజు అమ్రాబాద్ మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ రెండవ తారీకు న జాతీయ జెండాను ఎగరేసి పలు ప్రభుత్వ కార్యాలయాల పైన జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ రావడానికి తెలంగాణ ఉద్యమకారులు ఎంతోమంది అమరవీరుల త్యాగఫలంగా దీన్ని స్మరించుకోవాలని అమ్రాబాద్ తాసిల్దార్ సరిత చెప్పారు ఎంపీడీవో ఆఫీస్ గ్రామపంచాయతీ పోలీస్ స్టేషన్ ఫారెస్ట్ ఆఫీస్ కార్యాలయాల పైన జెండా ఎగురవేసి ఇందులో భాగంగా అమ్రాబాద్ మండలం ఎంపీపీ శ్రీనివాసులు. ఎంపీడీవో . ఎంపిటిసి రామాంజనేయులు అమ్రాబాద్ స్పెషల్ ఆఫీసర్ అనిల్ కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేష్ ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ ఆర్ ఐ కృష్ణ జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు అమ్రాబాద్ గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో విజయవంతం చేశారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం అచ్చంపేట పట్టణంలో దశాబ్ది ఉత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో మరియు పురపాలక కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. డా.బి.అర్ అంబేద్కర్ ప్రజా భవన్ లో స్థానిక ఆర్డీవో కార్యాలయం లో జాతీయ జెండా ఎగరవేసి నియోజకవర్గం ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న క్రమంలో అచ్చంపేట పట్టణం లో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదం పై ఏర్పడి న ఈ తెలంగాణ ఉద్యమంలో సబ్బండ వర్గాల ప్రజలు కూడా ఉద్యమంలో పాల్గొన్నారని, ఎందరో తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఈరోజు రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీల కుటుంబాలను ఉద్యమ నాయకులను గౌరవించుకుంటూ వారికి ప్రత్యేక స్థానం కల్పిస్తుందని, అదే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అచ్చంపేట పట్టణంలో నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి తెలంగాణ మలిదశ, తొలిదశ, ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించే కార్యక్రమం కూడా ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి తెలంగాణ ఉద్యమకారులు అమరవీల కుటుంబ సభ్యులు ప్రజలు అభిమానులు, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, మహిళలు, కవులు,కళాకారులు, ప్రజాసంఘాలు, అందరు కూడా కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు.

## కాంగ్రెస్ ప్రజా పాలనలో తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులకు గుర్తింపు.






**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకై తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవటం మరియు తెలంగాణ ఉద్యమకారులను అమరవీరుల కుటుంబాలను గౌరవించి సన్మానించు కోవడం జరుగుతుందని డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారులు అమరవీరుల కుటుంబాలను ప్రత్యేకంగా ఆహ్వానించి వారి ని గౌరవించి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నీళ్లు నిధులు నియామకమాలు నినాదం పైన ఏర్పడినదని, ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చ కొరకై తెలంగాణ ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుందని,అచ్చంపేట నియోజకవర్గం నుండి తెలంగాణ ఉద్యమం మొదటిసారిగా జేఏసీగా ఏర్పడి నియోజకవర్గంలో ఉద్యమాన్ని ఉధృతం చేసిన ఉద్యమకారులు, విద్యార్థులు, మేధావులు, కవులు, కళాకారులు, సబండ వర్గాల, ప్రజల అందరి పోరాట కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని తెలంగాణ ఉద్యమకారులు అందరు కలిసి ఒక జేఏసీగా ఏర్పడి ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్న క్రమంలో హైదరాబాదులో కూడా అచ్చంపేటలో మాదిరిగానే జేఏసీ ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయిలో శ్రీ ప్రొఫెసర్ కోదండరాం అధ్యక్షతన తెలంగాణ జేఏసీ ఏర్పడి ఉద్యమాన్ని ఉధృతం చేసిన ఘనత ఈ యొక్క అచ్చంపేట నల్లమల్ల గడ్డకు దక్కిందన్నారు. **ఉద్యమాలకు అడ్డా నల్లమల:** రాష్ట్రంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ఉద్యమకారులను గౌరవిస్తూ వారికి సముచిత స్థానం కల్పిస్తూ కుటుంబాలను కూడా ఆదుకోవడం జరుగుతుందని, 50 రోజుల్లో కూడా తెలంగాణ ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు మేనిఫెస్టోలో అమలుపరిచిన విధంగా అందరికీ అన్ని విధాలుగా న్యాయం చేయడం జరుగుతుందని, సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.తెలంగాణ ఉద్యమకారులు అమరవీల కుటుంబాలతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశానికి విచ్చేసిన ఉద్యమకారులు అమరవీరుల కుటుంబ సభ్యులు అందరిని కూడా సన్మానించడం జరుగుతుందన్నారు.

### మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపు సందర్భంగా అచ్చంపేట పట్టణంలో సంబరాలు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డి గెలుపు సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్వీట్లు పంచుకుంటూ బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గువ్వల బాలరాజు మాట్లాడుతూ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన ఫలితాల్లో ఈరోజు కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి పై అఖండమైన మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ రెడ్డి గెలుపొందడం జరిగిందని. ఈ గెలుపుతో బీఆర్ఎస్ రేణులో ఉత్కంఠాన్ని రేపుతూ మరింత బలోపేతాన్ని బాధ్యతను పెంచినట్టు కార్యకర్తలు భావిస్తున్నారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు ఫోన్ సందేశం ద్వారా అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ చెంప చెల్లుమన్నట్లు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు,జడ్పీటీసీలు తీర్పు ఇచ్చారని ప్రజలు చర్చించుకుంటున్నారు. మరికొన్ని రోజుల్లో స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి చెప్పు చెల్లుమనే విధంగా తీర్పు ఇవ్వనున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీను నాయక్ ను సన్మానించిన ఎమ్మెల్యే....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీను నాయక్ ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సత్కరించారు, కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు నిజామొద్దీన్ ,మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు హరిదాసు, యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు అనిల్ గౌడ్, నాయకులు లింగారెడ్డి, మగ్బుల్, కల్మిచర్ల రమేష్, కృష్ణ ముదిరాజ్, మహమూద్, జిడిపల్లీ అంజి, వసురం నాయక్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఐజ.మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకలో భాగంగా తాసిల్దార్ కార్యాలయం పై తాసిల్దార్ జ్యోతి జెండా ఎగరవేశారు అలాగే ఎంపీడీవో కార్యాలయం పై ఎంపీపీ ప్రహ్లాద రెడ్డి, ఎంపీడీవో వెంకటయ్యలు , ఎంఈఓ కార్యాలయంపై ఎంఈఓ మున్సిపల్ కార్యాలయం పై మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న సింగల్ విండో ప్రెసిడెంట్ పోతుల మధుసూదన్ రెడ్డి, జాతీయ జెండాను ఎవరు వేశారు. అలాగే యువకులు ఉత్సాహంతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ ఆవిర్భవించిందని ప్రజలకు చాటి చెప్పారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి**



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు, సిబ్బందికి మీడియా మిత్రులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. 2014, జూన్ 2న, అధికారికంగా ఏర్పడిందన తెలంగాణ రాష్ట్రం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడంలో పోలీసుల పాత్ర ఎంతో ఉందని, సమాజంలో ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని, సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని,అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్రంలోనే వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏఆర్ వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పి జె వెంకటేశ్వరరావు, డీసీఆర్‌బి, డిఎస్పి కృష్ణ కిషోర్, ఎస్బి ఇన్స్పెక్టర్ ముని, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్ ఇన్స్పెక్టర్లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కౌకుంట్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు,యువజన అధ్యక్షుడు నరేష్ ,శ్రీనివాస్ రెడ్డి, సలాం పాషా, సురేంద్ర చారి ,విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహారెడ్డి, ,ప్రభు, రసూల్, నర్సింలు, రాములు, బాలె సాబ్, జాంగిర్, మాలాంగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోనియమ్మ నిర్ణయంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కలసాకారం కావడానికి సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయమే కారణమని, ఆమె జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో పొందుపరచాలని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, తహసిల్దార్ సువర్ణరాజ్ లకు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎ.రవి కుమార్ ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందజేశారు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకరం చేసి..తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి ఎంతో ధైర్యం చేసి పార్లమెంటు తలుపులు మూసి తెలంగాణ బిల్లును ఆమోదింపజేసి.. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను గుర్తించి, అమరవీరుల త్యాగాలను ఆత్మబలిదానాలను చాలించి..నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కోరిక మేరకు ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రజలు చూపిన తెగువ, సాహసం, తెలంగాణ జాతి ఎప్పటికీ మరువదని, రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఎప్పటికీ ఆ మహనీయురాలు నిలిచిపోయే విధంగా పాఠ్యపుస్తకాల్లో వారి జీవిత చరిత్రను పొందుపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టేలా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మక్తల్ మున్సిపల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ పక్షాన విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడపత్రి గ్రామానికి చెందిన తలారి కురుమయ్య అనారోగ్యం తో మృతి చెందడంతో ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి జిఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి ఆదేశం వరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ గాడు 5000 రూపాయలు అ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు చింతల చెన్నయ్య మాజీ సర్పంచ్ జోగు శాంతన్న నాయకులు జోగి ఎలీషా ఎండి నిజాం తదితరులున్నారు.

# అమరుల త్యాగాలు మరువలేనివి

**- ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అమరుల త్యాగాలు మరువలేనివని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమరుల స్తూపం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, అనంతరం తెలుగు తల్లి విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి, అమరవీరుల స్థూపం వద్ద పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు, అనంతరం కల్వకుర్తి జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమంలో అమరులైన కుటుంబాలను, ఉద్యమకారులను, జర్నలిస్టులను శాలువా మెమొంటులతో ఎమ్మెల్యే సత్కరించారు, తెలంగాణ ధూమ్ ధాం ఆటపాటలతో ఉద్యమకారులు ఉర్రూతలూగించారు, అదేవిధంగా చిన్నారులు తెలంగాణ ఉద్యమ పాటలతో నృత్యాలు చేసి చూపరులను ఆకట్టుకున్నారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులను స్మరించుకుంటూ వారి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుదామని పేర్కొన్నారు, అమరుల కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భరోసానిచ్చారు, అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో



శ్రీను నాయక్, తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇబ్రహీం, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మనోహర, డి ఎల్ పి ఓ కార్యాలయంలో డిఎల్పిఓ శ్యాంసుందర్, మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి భగవంతు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ శివరాం, పంచాయతీరాజ్ కార్యాలయంలో పంచాయతీరాజ్ డిఈ దుర్గ ప్రసాద్, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ సింధుజ, పోలీస్ స్టేషన్లో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్టిఏ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అశోక్, విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయంలో ఏఈ శ్రీను నాయక్, డిఈ వెంకటేశ్వర్లు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ బాసు నాయక్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ వెంకటమ్మ, వ్యవసాయ ఏవో కార్యాలయంలో ఏవో శ్రీలత, వివిధ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు, అనంతరం తెలంగాణ ఉద్యమ పటిమను స్మరించుకున్నారు, ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, సదానందం గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, బాల స్వామి గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, భూపతి రెడ్డి, జిల్లెల్ల రాములు, గోరటి శ్రీనివాసులు, ఎజాస్, బాలు నాయక్, శ్రీధర్ రెడ్డి, సతీష్, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, మేకల రాజేందర్, భావండ్ల వెంకటేష్, జంగయ్య, గోపాల్, పర్వపాకుల శేఖర్, సైదులు యాదవ్, రాకేష్ కుమార్, చిత్తారి శ్రీను, సంతు యాదవ్, శ్రీకాంత్, సురేందర్ రెడ్డి, గణేష్, చిన్న, రామరాజు, మబ్బు సాయిల్, కరణ్, రామ్ పర్వతాలు, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, పులిజాల చంద్రకాంత్, రమ కాంత్ రెడ్డి, అరిప్, రఫీయ సుల్తానా, ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ఆధ్వర్యంలో సోనియామ్మ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, నందిమల యాదయ్య, కిరణ్ కుమార్, బి కృష్ణ, ఛీర్ల జనార్ధన్, చిన్న రాములు, బాబా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య , మాజీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, రాగి వేణు,చీర్ల జనార్ధన్, మండల అధ్యక్షులు నారాయణ, చిన్న రాములు, కోళ్ల వెంకటేష్ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట రాములు యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్, అక్తర్, అనీస్,సేవాదళ్ జానకి రాములు, కౌన్సిలర్ పద్మపరుశరామ్, ఎండి బాబా, గంధం లక్ష్మయ్య, సురేష్ గౌడ్, బండలయ్య, వెంకటయ్య, మసికొండ, పాండురావు, దాసరాజుల భాస్కర్, అబ్దుల్లా,జానంపేట నాగరాజు, సంజీవ్ సాగర్, ఎల్లయ్య, గడ్డం వినోద్, ఇర్ఫాన్, చిట్టెమ్మ, లీలావతి, రాజశేఖర్,కుమార్,ఎన్ ఎస్ యు ఐ చరణ్,రవి, విజయ్, శివ ,మహేష్,సందీప్, కార్తీక్, నాగార్జున,బాలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సంబరాలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ రెడ్డి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకులు టపాకాయలు కలిసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గెలుపుకు కృషిచేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ కోఆప్షన్ సభ్యుడు ఎండి మతిన్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు నాయకులు కాశీనాథ్ మన్యం నాయక్ కుమార్ రాజశేఖర్ బాలు జానీ యాపశెట్టి దేవన్న సంత వెంకటయ్య కర్రెల బాలరాజు వెంకటేష్ రాజు వెంకటస్వామి సత్యనారాయణ తదితరులున్నారు.

## టిప్పర్, ద్విచక్ర వాహన ప్రమాదవశాత్తు ఢీకొని ఇద్దరికి గాయాలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో కొత్త బండ రాయిపాకుల వద్ద రహదారి పై టిప్పర్ ,ద్విచక్ర వాహన ప్రమాదవశాత్తు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు గాయపడ్డడం జరిగింది. ఈ ప్రమాదం పై స్థానిక ఎస్ఐ తిరుపతి రెడ్డి తెలిపిన వివరాల మేరకు ఈ నెల ఒకటవ తేది నాడు నాగపూర్ గ్రామానికి చెందిన కత్తే రాములు అనే యువకుడు తన ద్విచక్ర వాహనం పై బొడ్డుపల్లి శివ అనే మరో యువకున్ని వెనకల కూర్చొబెట్టుకొని ఇద్దరు కలిసి కొత్త బండరాయిపాకుల వైపు వెళు తుండగా ఎదురుగా వస్తునటువంటి టి ఎస్ 31 టీ ఏ 0583 నంబరు గల టీప్పర్ కొత్తబండరాయిపాకుల నుండి రేవల్లి కి వెళ్తున్న క్రమంలో మధ్యలో ఉన్న కాలువా మార్గాం దగ్గర వస్తున్నా ప్రమాదవశాత్తు టీప్పర్ ను చూస్కోకుండా వెళ్లి డికొన్నారు, ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం పై ఉన్నటువంటి కత్తే రాములు కు మరియు శివ కు కొన్ని గాయాలు కావడంతో వారిని కుటుంబ సభ్యులు చికిత్స కోసం నాగర్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకువెళ్లారు.చికిత్స అనంతరం వారి పరిస్థితి మంచి గానే ఉంది అని, బొడ్డుపల్లి శివ తండ్రి అయిన అంజయ్య ఫిర్యాదు మేరకు ఈ రోజు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



కౌకుంట్ల మేజర్ న్యూస్: కౌకుంట్ల మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ , జడ్పిటిసి అన్నపూర్ణ శ్రీకాంత్, వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, కిషన్ రావు, జాంగిర్, కావలి శేఖర్ , సుమన్ మహారాజ్, విద్యా కమిటీ చైర్మన్ రాధా, ఆశ కార్యకర్తలు ,అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు యువకులు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 02): యాచారంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆకాంక్ష 2014 లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి ఇప్పటికి పది సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ దశాబ్ది ఉత్సవాలు ప్రతి గ్రామంలో అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రజలకు అధికారులు. నేతలు శుభాకాంక్షలు తెలిపారు. యాచారం మండల పరిషత్ కార్యాలయంలో యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష్య తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి. ఎంపీ ఓ ఉమారాణి. సూపర్ టెంట్ శైలజ. తహసిల్దార్ అయ్యప్ప. ఏపీవో లింగయ్య. ఈసీ శివశంకర్ రెడ్డి. ఆర్ ఐ రామకృష్ణ. మురళి. సీనియర్ అసిస్టెంట్ సర్జిత్. తదితరులు పాల్గొన్నారు. .... చింతపట్ల గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రవీందర్ రెడ్డి. కారోబార్ ఎన్ ఆర్ కృష్ణ. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నంది వనపర్తి గ్రామ సమీపంలో బొల్లిగుట్ట తండా ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను యుటిఎఫ్ మండల అధ్యక్షుడు సల్వాల నరసింహ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు. విద్యార్థులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. భరతమాత తల్లికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ. గోగి కార్ రమేష్. శ్రీనాథ్. పత్తి కృష్ణ. నారుమల్ల యాదయ్య. విషం శెట్టి సంతోష్ గుప్తా. పుప్పాల శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో నయా జోష్

- సి.ఎం సొంత జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా బిఆర్ఎస్ అభ్యర్థి ఘన విజయం
- ఎమ్మెల్సీగా గెలిచిన నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డికి కొత్తూర్‌లో బిఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం
- పార్టీ శ్రేణులతో కలిసి మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించిన నవీన్‌రెడ్డి







కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూన్ 02): మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి సమీప కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిపై 111 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నయా జోష్ నెలకొంది. ఎమ్మెల్సీగా ఎన్నికై కొత్తూర్ మండల కేంద్రానికి చేరుకున్న నవీన్‌కుమార్ రెడ్డికి బిఆర్ఎస్ నాయకులు దేవేందర్ యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణలు శుభాకాంక్షలు తెలిప ఘన స్వాగతం పలికారు. అనంతరం కొత్తూరు ప్రధాన కూడలిలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నవీన్‌కుమార్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రజల పార్టీ అని, కేసీఆర్ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజల నర నరాల్లో జీర్ణించుకుపోయినట్లు తెలిపారు. పాలకుల వల్ల ఎంత మేలు జరుగుతుందన్నది ప్రజలు గుర్తించారని, అందుకే అధికార కాంగ్రెస్‌ను కాదని బిఆర్ఎస్‌ను గెలిపించినట్లు పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేసేది కేవలం బిఆర్ఎస్ పార్టీ అని ఆయన అన్నారు. తన గెలుపుకై కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని నవీన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సోమ్లా నాయక్, అనిత శ్రీనివాస్ గౌడ్, మాధవి గోపాల్ గౌడ్, బ్యాగరి ప్రసన్న లత యాదయ్య, ఎంపిటిసి జంగగళ్ళ కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గోవింద్ రెడ్డి, శివ చారి, బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగగళ్ళ శివకుమార్,నాయకులు సిటీ కేబుల్ వెంకటేష్, బండి శ్రావణ్, తుప్పర రవి, కృష్ణ, అనిల్, సాగర్, ఉదయ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయసాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలి : కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ కలను నిజం చేయడంలో తమ జీవితాన్నీ త్యజించిన అమరవీరుల ఆశయసాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలనీ, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం ప్రగతి నగర్ సీనియర్ నాయకులు చల్లా సుధీర్ రెడ్డి అధ్యక్షతన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ మూడు వానరాల ( త్రీ మంకీస్ ) కూడలి నందు తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టి. పి.సి.సి అధ్యక్షులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్. ఎం. సి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డిలు పాల్గొని తెలంగాణా అమర వీరుల జ్ఞాపక స్థూపం వద్ద అమర వీరులకు నివాళులు అర్పించారు.

# పిడుగుపాటుకు పాడి ఆవు మృతి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 02): మండల పరిధిలోని చంద్ర ధన గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి గ్రామానికి చెందిన ముసలి శేఖర్ చెందిన పాడి ఆవు పిడుగుపాటుతో మృతి చెందినది. దీని విలువ ఒక లక్ష రూపాయలు వరకు ఉంటుందని రైతు శేఖర్ తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతు కోరారు.

## తలకొండపల్లిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 02): మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆదివారం రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రంగారెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రీకాంత్, స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎంఈఓ రాజు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో పలువురు నాయకులు మాట్లాడుతూతెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కృషి చేసిన ప్రతి ఒకరిని గుర్తు చేసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, తాసిల్దార్ రంగారెడ్డి, ఎంపీడీవో శ్రీకాంత్, తాజా మాజీ సర్పంచ్ లలితజోత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్, ఎంపీటీసీలు హేమ రాజు, సోనీ, నాయకులు శ్రీశైలంగౌడ్, లక్ష్మీకాంత్ గౌడ్, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 02): కడ్తాల్ మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు, కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, ఎంపిపి దేపావత్ కమ్లీమోత్యానాయక్ కాంగ్రెస్ నాయకులు భీక్య నాయక్, చేగూరి వెంకటేష్., కో ఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, అశోక్, బాలరాజ్, రామకృష్ణ., హన్మనాయక్, మలేష్, లక్ష్మన్ నాయక్, లక్ష్మయ్య, జవహర్‌లాల్ నాయక్, హీరాసింగ్‌నాయక్, భాస్కర్ రెడ్డి, లక్పతి నాయక్, సత్యం, మల్లేష్ గౌడ్, జహంగీర్‌అలి, శంకర్ చెనయ్య, భాను, భరత్, శేఖర్‌గౌడ్, తులసి రామ్, భిక్షపతి,విష్ణువర్ధన్ తది తరులు పాల్గొన్నారు.

## చున్ను పాషా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట ఆంజనేయ నగర్ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ మూసా పేట డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్నుపాషా ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ను ఎగురవేశారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ బంగారు తెలంగాణ గా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇప్పుడే నిజమైనా తెలంగాణ పండుగ అని అన్నారు.

## ప్రజాప్రభుత్వంలో ఉద్యమకారులకు సముచితస్థానం

**- డీసీసీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్**

**- జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు**




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు సముచితస్థానం ఉంటుందని డీసీసీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమారౌడ్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. చంద్రకుమార్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత్రి సోనియమ్మ ఈ ప్రాంత ప్రజల కష్టాలను చూసి చలించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి 60 ఏళ్ళ కలను సాకారం చేశారని గుర్తుచేశారు. పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసినా ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత ఆమెకే దక్కిందని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోలేదన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తిస్తుందని, వారికి తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్, ఏపీ మిథున్ రెడ్డి , జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, సీనియర్ నాయకులు ఎస్పీ.వెంకటేశ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, నాయకులు బెక్కరి అనిత, అన్వర్ పాషా, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్అలీ, నయీమోద్దీన్, ఆవేజ్, చంద్రశేఖర్, సుభాష్ ఖత్రి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ పదవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తుల సంఘ భవనంలో ప్రొఫెసర్ జయశంకర్ మరియు తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలల తో అలంకరించి జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో తొలి దశ మలిదశ తెలంగాణ పోరాట యోధులు పాల్గొని తెలంగాణ సాధనలో ఎదురైనటువంటి అనేక సమస్యలను తెలియపరుస్తూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరుల త్యాగాలతో, జీవితాలను లెక్కచేయకుండా పోరాటం కల్పిన పోరాట యోధుల త్యాగాలతో తెలంగాణ సాధించడం జరిగిందని అప్పటి పాలకుల స్వార్థంతో తెలంగాణకు చాలా అన్యాయం జరిగిందని పోరాటాల ఫలితంగా తెలంగాణ ఆవిర్భవించి మన నీళ్లు మనం వాడుకుంటున్నామని నిధులు మనం వాడుకుంటున్నాం అని మన ప్రాంతంలో మనం నియామకాలు జరుపుకుంటున్నామని ఇదే విధంగా సాధించిన తెలంగాణ అత్యున్నత స్థాయిని సాధించాలని కోరినారు, కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జే రామచంద్ర రెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి వెంకటశెట్టి, మలిదశ తెలంగాణ పోరాటంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి యుగంధర్ రెడ్డి, తొలి,మలి దశ ఉద్యమకారులు వార్డెన్ చెన్నయ్య,కృష్ణయ్య, నిజాముద్దీన్, పాండు, పాండురంగయ్య నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వంగూరు మేజర్ న్యూస్. మండలంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు పార్టీ కార్యాలయాలు ముందు జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలను జరుపుకున్నారు. తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ కిరణ్మయి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఎంపీపీ బీమమ్మ ఈజీఎస్ కార్యాలయం ముందు ఏపీవో శివ శంకర్ గౌడ్ మండల మహిళా సమాఖ్య కార్యాలయం ముందు ఏపీఎం చంద్రయ్య వ్యవసాయ కార్యాలయం ముందు ఏవో తనూజ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ప్రత్యేక అధికారి ఎంపీడీవో విజయభాస్కర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో డాక్టర్ శృతి తదితరులు జాతీయ జెండాను ఎగురవేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్**





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి కలెక్టర్ తన ప్రసంగంలో వివరిస్తూ, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదేండ్లు నిండాయని, ఈ రోజు జిల్లాలో దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తుందని తెలిపారు. డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజా పాలనా కార్యక్రమం నిర్వహించి 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసిందన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం జరిగిందని, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని అన్నారు. ఉచిత గృహ విద్యుత్తును అందించే గృహ జ్యోతి పథకాన్ని, మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకం మరియు 29,384 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1, 2, 3, 4 నియామకాలపై దృష్టి సాధించిందన్నారు. త్వరలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11,062 టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందని తెలియజేశారు. యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా నిధులు ఒక కోటి 57 లక్షల 51వేల ఎకరాకలకు రూ.7,625 కోట్ల నిధులను విడుదల చేసిందని, ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసిందన్నారు. పాఠశాలల ప్రారంభానికి ముందే రాష్ట్రమంతటా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి బడిలో చదివే పిల్లల తల్లుల భాగస్వామ్యాన్ని పెంచటం ద్వారా విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తుల పనులన్నీ గ్రామాల్లో గల స్వయం సహాయక సంఘాలతో చేయించి పాఠశాలలో పున:ప్రారంభం అయ్యే లోపు అందించడం జరుగుతుందన్నారు. దీనితో జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలుకు ఆర్థిక చేయుతను అందించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. అంతకు ముందు స్మృతి వనంలోని అమరవీరుల స్మారక స్థూపానికి మరియు జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గల 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమములో తమ ప్రాణాలను అర్పించిన పాస్యం సర్వ రెడ్డి, కొట్టం వేణుగోపాల్ అమరవీరులకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత , జిల్లా ఎస్పి రితిరాజ్, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్ డి ఓ రామ్ చందర్, కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి వీర బద్రప్ప, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన జిల్లా కోర్ట్




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం వచ్చి దశాబ్దకాలం అయ్యిందని, తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర వీరులకు ఈ సందర్భంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రజలందరూ శాంతిగా సామరస్యంతో ఉంటూ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని ఆయన సూచించారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని %జఔాచీ% విద్యార్థులకు 20000 రూపాయలు విలువ చేసే %ూావీ% లను జిల్లా సేషన్స్ కోర్టు జడ్జి పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి మౌనిక, మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే మమతా రెడ్డి, నాగర్ కర్నూల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, జనరల్ సెక్రెటరీ పర్వత రెడ్డి, జిల్లా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎస్ శ్రీదేవి, జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు, ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రశేఖర రావు, విలీన విద్యా సమన్వయకర్త వెంకటయ్య, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర శెట్టి, %×జుూా% లు ప్రకాష్, మంజుల, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పోలీసు సిబ్బంది , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం




**లింగాల, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను లింగాల మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. స్వరాష్ట్రం సిద్ధించి పదేళ్లు గడిచిన సందర్భంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని వివిధ గ్రామ సచివాలయాలో పంచాయతీ కార్యదర్శులు, బహిరంగ ప్రదేశాలలో స్వచ్ఛంద సంస్థలు, వివిధ పార్టీల నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన లింగాలలోని పోలీస్ స్టేషన్, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ వసతి గృహాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర తొలి దశ, మలిదశ ఉద్యమాలలో ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచినప్పుడే అమరులైన వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని వక్తలు పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన సోనియా గాంధీ పేరిట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సోనియా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.

## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య
www.suryaa.com

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456